ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, ఫిబ్రవరి 03, 2009

ఏడవ సమావేశము, సంపుటము I నంబరు 1

సర్వధారి నామ సంవత్సర మాఘ శు. 8.

**TUESDAY, THE 3rd FEBRUARY, 2009**

**SEVENTH SESSION, VOLUME I, NO.1**

**14 MAGH, 1930 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీ టి. రాంచందర్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సాయి లక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నరసింహారావు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**మంగళవారం, ఫిబ్రవరి 03, 2009**

**విషయ సూచిక**

1. సంతాప ప్రతిపాదనలు :
విషయం: భారతదేశ మాజీ రాష్ట్రపతి డా. ఆర్. వెంకటరామన్ మృతి పట్ల సంతాప తీర్మానం.

*****

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఫిబ్రవరి 3 వ తేది, మంగళవారము**

**ఏడవ సమావేశపు మొదటి రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)**
**జాతీయ గీతంతో సభ ప్రారంభమయింది.**

## సంతాప ప్రతిపాదన

**విషయము: భారత మాజీ రాష్ట్రపతి డా. ఆర్. వెంకటరామన్ మృతి పట్ల**

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి (ముఖ్యమంత్రి) : అధ్యక్షా, మాజీ రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకటరామన్ మృతి పట్ల సంతాప సూచకంగా ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టదలచుకున్నాము.

Sir, I beg to move ;

"That this House places on record its deep sense of sorrow at the demise of Dr. R.Venkatraman, former President of India and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

అధ్యక్షా, మాజీ రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ గారు ఈ మధ్యనే భారత చరిత్ర సిగ నుంచి రాలిన మరో మహోన్నత పుష్పంగా కాల ప్రవాహంలో కలిసిపోయారు. భారత జాతీయ, ఆర్థిక, రాజకీయ, నైతిక పునాదుల విలువలను సగౌరవంగా, సత్ సంస్కారంగా ప్రపంచానికి చాటిన మేరు నగధీరుడు మాజీ రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్. ఆయన మరణం జాతికి తీరని లోటును మిగిల్చింది. ఆర్వీగా ప్రసిద్ధులైన ఆయన వ్యక్తిత్వం ముందు తరాలకు ఒక జీవన పాఠ్యాంశం. అపార మేధస్సు, అపూర్వ తేజస్సు ఆయన స్వంతం. తనలోని విద్వత్తును మరో విద్యుత్తుగా మార్చి జాతికి వెలుగును ప్రసాదించిన మేధావి, రాజనీతి చతురుడు శ్రీ ఆర్వీ.

1910 డిశెంబరు 4న తమిళనాడులోని, తంజావూరులో జన్మించిన శ్రీ ఆర్వీ తన అపూర్వ వ్యక్తిత్వంతో, అంచెలంచెలుగా తన జీవన యాత్రలో, అపురూప స్థానాలు ఎన్నో సాధించారు. నలుగురు ప్రధానులతో కలిసి రాష్ట్రపతిగా పనిచేశారు. 1980 ప్రాంతంలో తొలిసారి మన దేశం ప్రపంచ బ్యాంకు నుంచి రుణం పొందినప్పుడు ఆయనే మన ఆర్థిక మంత్రి. రక్షణ మంత్రిగా దేశ భద్రత విషయంలో కీలక నిర్ణయాలు ఆయన హయాంలో జరిగాయి. నేటికి ఆ నాటి ఆయన పోకడ, కార్యదక్షత, నిర్ణయ శక్తి, నిర్మాణాత్మక దృక్పథం ఆ శాఖలన్నింటికి కూడా పాఠ్యాంశాలు. భద్రత, బాధ్యత రెండు కళ్ళుగా ఎంతో సమయస్ఫూర్తితో పలు కీలక సమయాలలో ఆయన తీసుకున్న నిర్ణయాలు మన దేశాన్ని అంతర్జాతీయంగా ఎంతో ఎత్తున ఉంచాయి. రక్షణ మంత్రిగా, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షునిగా, హోం శాఖ ఇన్‌ఛార్జిగా ఆయన మన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం, సదా మననీయం. సేవా రంగంలో స్ఫూర్తికి, నిర్ణయ ప్రతిభలో ఖ్యాతికి, జీవన గమనంలో నీతికి, నిలువెత్తు సంతకంగా చరిత్ర పుటలలో నమోదైన చెరగని సంతకం ఆర్వీ. ఆయన మహా ప్రస్థానం మన జాతికి తీరని లోటు. ఆయన లోచన, ఆలోచన, ఆచరణ మనకి నిత్య స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయ

స్ఫూర్తితో పరిశ్రమిస్తూ, భారత జాతి ఔన్నత్యానికి మనస్ఫూర్తిగా పని చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి.

అన్నింటికంటే ప్రధానంగా, ఆయనకున్న ఒక క్లారిటీ ఆఫ్ థింకింగ్ ప్రజాస్వామ్య విలువలకు సంబంధించి ఆయన దగ్గర నేర్చుకోవలసింది చాలా ఉంది అధ్యక్షా. ఆయన రాష్ట్రపతిగా ఉన్నప్పుడు నేను లోక్‌సభ సభ్యుడిగా ఉన్నాను. అంతకంటే ఎక్కువ పరిచయం లేదు. ఒక స్వాతంత్ర్య సమరయోధుడిగా మొదటినుంచీ కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన ఆలోచనలు ఆయనకు ఉన్నాయి. ఆయన మహాత్మా గాంధీ పిలుపునందుకుని, క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు శిక్షను కూడా అనుభవించినారు. ఆయన న్యాయవాదిగా 1946లో మలయా, సింగపూర్‌లను జపాన్ ఆక్రమించిన సమయంలో జపాన్‌తో కుమ్మక్కైనారని భారతీయులను నిర్బంధించినప్పుడు మన వారిని ఆదుకోవడానికి న్యాయవాదిగా, ఆయా ప్రాంతాలకు వెళ్ళి వారికోసం న్యాయ పోరాటం చేశారు. స్వతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కారణంగా నిజంగా మన దేశ ప్రజలకు ఏ ఏ సౌకర్యాలు కల్పించాలన్న విషయంలో స్వతంత్ర్య యోధులకు ఎటువంటి మేలు ఇవ్వాలన్న విషయంలో ఆయన బాగా కృషి చేసిన వారు. ఆయన ముందు కంబైన్డ్ మద్రాస్ స్టేట్‌లో మంత్రిగా ఉండి, తరువాత లోక్ సభకు ఎన్నికయి, 1984వ సంవత్సరంలో ఉప రాష్ట్రపతిగా, 1987వ సంవత్సరంలో దేశానికి 7వ రాష్ట్రపతిగా ఎన్నికైన ఆయన ఆ సమయంలో చూపిన రాజకీయ చొరవ, ఆలోచనా విధానం అందరికీ తెలుసు. అన్నింటికన్నా ప్రధానంగా ఆయన రాష్ట్రపతి అనే వారు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని నమ్మడమే కాదు, ఆచరించారు కూడా. ఒకసారి ఎప్పుడైనా, ఎవరైనా రాష్ట్రపతిగా అయిన తరువాత రాజకీయాలలోకి రాకూడదు అనేది ఆయన ధృఢమైన అభిప్రాయం.

ఉ.10.10

ఇంతకు ముందు రాజకీయాలలో వున్న వారు చాలా మంది రాష్ట్రపతులు అయ్యారు. ఒకసారి రాష్ట్రపతి అయినాక మళ్లీ రాజకీయాల వైపు చూడకూడదు అన్నది వారి ధోరణి. ముఖ్యంగా వి.పి. సింగ్ గారి ప్రభుత్వ పతనం అనంతరం బీజేపి నాయకులు అటల్ బిహారీ వాజ్‌పేయి గారు జాతీయ ప్రభుత్వ ఏర్పాటు కొరకు ప్రయత్నం చేస్తూ ఆనాడు రాష్ట్రపతిగా వున్న వెంకట్రామన్ గారిని జాతీయ ప్రభుత్వానికి నాయకత్వం వహించాల్సిందిగా కోరారు. ఆ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించిన ఆయన, తన ఆత్మకథ "My Presidential Years" లో ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ ఇలా రాశారు. వాజపేయి గారిని ఉద్దేశించి "I told him (Sri A.B.Vajpai) that the President should not set this wrong and dangerous precedent as it might kindle the ambition in the future Presidents to meddle and indulge machinations against the Prime Ministers". ఇటువంటి పరిస్థితులలో ప్రెసిడెంట్ అన్నవాడు మళ్లీ ప్రధాన మంత్రిగా అయ్యే పరిస్థితి వస్తే, అదే ప్రిసిడెంట్ అయి ఇంకో దేశాధ్యక్షుడికి నేను ఎందుకు ప్రధానిని కాకూడదు అనే ఆలోచన రావడం మొదలు పెడితే, వారంతట వారే ప్రెసిడెంటు గారే అనవసరంగా లేనిపోని సమస్యలు ప్రధాన మంత్రిగా తెచ్చుకునే పరిస్థితులు వస్తాయనే దూరదృష్టి ఆయనలో కనబడింది. ఆయన ఉదాత్తతకు, నిస్వార్థ రాజకీయాలకు ఇంతకు మించిన ఉదాహరణ మరొకటి వుండదు.

జనతాదళ్‌లో చీలిక వచ్చినపుడు కూడా ఆయన స్పష్టంగా చెప్పారు, దానికి సంబంధించిన నిర్ణయాధికారం స్వీకరుదేనని. రాష్ట్రపతిగా నేను కల్పించుకోకూడదని వారు స్పష్టంగా చెప్పడం పార్లమెంటు సంప్రదాయాలకు ఎంత విలువ ఇచ్చారో చెబుతుంది. అటువంటి సంకీర్ణ, సంక్లిష్ట పరిస్థితులలో రాష్ట్రపతిగా పని చేసిన ఆయన అనేక మార్లు చిన్న చిన్న పార్టీల వల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్య విలువలు పతనం అవుతాయన్నారు.

We have found that splinter parties do not enter into the Parliament. అని చెప్పారు. ప్రాంతీయ పార్టీలుగాని, సబ్ ప్రాంతీయ పార్టీలు గానీ ప్రజాస్వామ్యానికి ఎట్లా అవరోధం అవుతాయో అనేది ఆయన చెప్పారు. What you imagine is what you transpire and what you believe is what you achieve. అన్న వాక్యాలే మనకు అనుసరణీయం. అటువంటి గొప్ప స్వాతంత్ర యోధుడిని, తన 98వ సంవత్సరంలో కోల్పోయాము. జాతస్య మరణం ధ్రువం అంటారు. దాదాపు వంద సంవత్సరాలు బ్రతికి చనిపోయిన వ్యక్తి ఆయన. ఇటువంటివి తప్పనిసరిగా జరిగేవి. మరొక విధంగా అనుకోవడానికి వీలు లేదు. వారి కొన్ని ఆలోచనలు మనకందరకూ స్ఫూర్తిదాయకం కావాలి. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే ఎవరికి సంబంధించిన పదవి వారికి వున్నపుడు, ఆ పదవి మరొక పదవికి ఏ విధంగానూ అడ్డు కాకూడదు. ఎవరికి సంబంధించిన పరిధిలో వారు సక్రమంగా ఆలోచించి పని చేసినపుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగలుగుతుంది అనే ఆయన నిర్దిష్టమైన ఆలోచనా విధానాలు మనందరకూ స్ఫూర్తిదాయకం. ఆయనకు మనందరం నివాళులు అర్పించుకుంటూ, ఆయన కుటుంబానికి సభ తరపున ప్రత్యేకమైన సానుభూతి అందజేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖ పట్టణం): అధ్యక్షా, రామస్వామి వెంకట్రామన్ గారు మరొక రెండేళ్లు బ్రతికి వుంటే నూరేళ్లు నిండిన పరిస్థితి వుండేది. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, వెంకట్రామన్ గారు చాలా అత్యున్నతమైన వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి. సాధారణంగా రాష్ట్రపతి పదవికి అపారమైన అనుభవం ఉన్నటువంటి వారు ఉంటే దానికి న్యాయం చేసే పరిస్థితులు వస్తాయి. కొంతమంది రాష్ట్రపతులు వారు పదవిలో కొనసాగిన కాలంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా పోతే సజావుగానే వారి సమయాన్ని గడిపేస్తారు. సమస్యలు వచ్చినపుడు అనుభవం లేని రాష్ట్రపతులు వుంటే వారు తమ సలహాదారుల మీదనే ఆధారపడే పరిస్థితి వస్తుంది. అటువంటి పరిస్థితులు రాకుండా వెంకట్రామన్ గారు తన ఐదేళ్ల రాష్ట్రపతి పాలన సందర్భంలో సంక్లిష్ట పరిస్థితులు వచ్చినపుడు ఎవరి సల హా సంప్రదింపులు అవసరం లేకుండానే వారికి వారే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కావలసిన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

వారు ఇందిరాగాంధి, లాల్‌బహదూర్ శాస్త్రి ల నుంచి రాష్ట్రపతిగా నలుగురు ప్రధానులు – వి.పి.సింగ్, చంద్రశేఖర్, రాజీవ్‌గాంధీ, పి.వి. నరసింహారావులతో పని చేశారు. కామరాజు నాడార్ ప్రభావంతో రాజకీయాలలో ప్రవేశించి, వెంకట్రామన్ గారు రాజగోపాలాచారి, కృష్ణమాచారి, కామరాజు, సుబ్రహ్మణ్యం లాంటి మేధావులతో కలిసి పని చేసిన అనుభవశాలి. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగస్వాములై రెండు సంవత్సరాలు జైలు పాలై కార్మిక నాయకుడుగా ప్రజాసేవ చేసిన వ్యక్తి. కానిస్టిట్యుయెంట్ అసెంబ్లీకి రాజ్యాంగాన్ని రచించడానికి వేసిన సంఘంలో సభ్యులుగా పని చేశారు. మూడు పర్యాయాలు ఎం.పి.గా పని చేసి, 1957 నుంచి 67 వరకూ పదేళ్ల పాటు తమిళనాడులో రాష్ట్ర మంత్రిగా పని చేసి, పారిశ్రామిక విప్లవం తెచ్చిన వ్యక్తి ఆయన. తమిళనాడు పారిశ్రామిక పితగా వారు పేరు తెచ్చుకున్నారు. ప్లానింగ్ కమిషన్ మెంబరుగా, వైస్ ఛైర్మన్‌గా, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా, యూనియన్ మినిస్టరుగా, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ మొదలైన విశిష్ట సంస్థలకు సభ్యులుగా వారు పని చేశారు. 1975లో ఎమర్జెన్సీ వచ్చినపుడు వారు ఇందిరా గాంధీకి విధేయులైనప్పటికీ, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాన్ని చెప్పిన దాఖలాలున్నాయి. స్వరాజ్య అని చక్రవర్తి రాజగోపాలాచారి పెట్టిన పత్రికలో వారు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆర్టికల్ రాయడం జరిగింది. ఈ విధంగా తాను అనుకున్న దానిని నిర్మొహమాటంగా, రాజకీయాలకు అతీతంగా వ్యక్తీకరించే అలవాటు వున్న వ్యక్తి ఆయన. చాలా కాన్ఫరెన్సెస్‌లో, ఇండియాని రిప్రజెంట్ చేయడం జరిగింది. వియన్నాలో ఇంటర్ పార్ల

మెంటరీ కాన్ఫరెన్సులో, జెనీవాలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్సుకి, ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి 6 పర్యాయాలు డెలిగేట్‌గా భారతదేశం నుంచి వెళ్లడం జరిగింది. ఇందిరాగాంధీ గారి చొరవతో, హిదయతుల్లా గారి తర్వాత ఉప రాష్ట్రపతి కావడం, తర్వాత జైల్‌సింగ్ గారి స్థానంలో మళ్లీ వారు రాష్ట్రపతి కావడం జరిగింది. రాజకీయ అస్థిరత వారి సమయంలో చాలాసార్లు ప్రభుత్వంలో కలగడం జరిగింది. అటువంటి పరిస్థితులలో కూడా వారు చాలా సంయమనం పాటించి, కీలకమైన నిర్ణయాలు తీసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణ చేయడం అనేది జరిగింది. వారు పని చేసిన కాలంలో రాష్ట్రపతిగా కేవలం స్టాంపు వేసే పరిస్థితి కాకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కొన్ని చోట్ల వ్యతిరేకించడం కూడా జరిగింది. రాజీవ్ గాంధీ గారి హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి డిఫమేషన్ బిల్లు వస్తే తిరిగి దానిని వెనక్కు పంపించిన ఘనత వారికి దక్కింది. అదే విధంగా మండల్ కమిషన్ బిల్లులో రిజర్వేషన్సు ఓబిసిల విషయంలో వస్తే వి.పి. సింగు గారి టైములో దానికి స్వాగతం పలికి ఈ దేశానికి, పేద ప్రజలకు ఇది అవసరమని వారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ విధంగా ఒక క్లిష్ట పరిస్థితి ఏదైనా వచ్చినపుడు రాష్ట్రపతి పని చేయాలన్నది వారు చెప్పారు.

ఉ. 10.20

రాష్ట్రపతి పదవి 'ఎమర్జన్సీ లైట్' వంటిదన్నది వెంకటరామన్ గారి అభిప్రాయం. దేశంలో కాన్‌స్టిట్యూషనల్ క్రైసిస్ సంభవించినప్పుడు, రాష్ట్రపతి వెలుగులా వెలిగి నిర్ణయం తీసుకొన్న తరువాత, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిమ్మట, రాష్ట్రపతి అంతర్ధానం అవ్వాలనే అభిప్రాయంతో రాష్ట్ర పతి పదవిని 'ఎమర్జెన్సీ లైట్' గా ఆయన పోల్చడం జరిగింది. పవర్ పోయినప్పుడు చీకటిలో ఎమర్జన్సీ లైట్ ఏ విధంగా పనిచేస్తుందో, రాష్ట్రపతి తీసుకొనే నిర్ణయాలు ఆ విధంగానే ఉంటాయని చెప్పిన వ్యక్తి ఆయనని తెలియజేస్తున్నాను.

వాజ్‌పేయిగారు నేషనల్ గవర్నమెంట్‌ని లీడ్ చేయాల్సిందిగా వెంకటరామన్ గార్ని కోరినప్పుడు, ఆయన చాలా సున్నితంగా తిరస్కరించారని ముఖ్యమంత్రి గారు చాలా ముఖ్యమైన విషయాన్ని చెప్పారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి ఆయన ప్రయత్నం చేశారు. కాన్‌స్టిట్యూషనల్ రెవ్యూ ప్యానల్‌ని వాజ్‌పేయి గారు ఏర్పాటు చేశారు. వెంకటరామన్ గారి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, కాన్‌స్టిట్యూషన్‌కి మరిన్ని అమెండ్‌మెంట్స్ తీసుకురమ్మని చెపుతూ, వీరిని ఛైర్మన్‌గా ఉండాలని ఆయన కోరారు. డి.ఎమ్.కె.. ప్రభుత్వ వత్తిడితో వీరి అభిప్రాయాన్ని ప్రక్కన పెట్టి, జస్టిస్ వెంకటా చలమయ్య గార్ని నియమించడం జరిగింది. కాన్‌స్టిట్యూషన్‌ని అమెండ్ చేసే ప్రక్రియకు, ఈయన ఛైర్మన్‌గా ఉండి ఉంటే చాలా విప్లవాత్మకమైన అమెండ్‌మెంట్స్‌ని సూచించే వారేమో. ఎందుకంటే, వారి పదవీకాలం ముగిసిన తరువాత, వారు వ్రాసిన పుస్తకంలో అనేక విషయాలు ప్రస్ఫుటం చేయడం జరిగింది. ఆ పుస్తకంలో గవర్నర్ల పాత్ర గురించి చర్చించారు. పార్టీలో చీలికలు ఏర్పడప్పుడు ఏ గ్రూప్‌ని రికగ్నైజ్ చేయాలి, దేన్ని రికగ్నైజ్ చేయరాదన్న విషయాలపై తీసుకొనే నిర్ణయం స్పీకర్ పరిధిలో ఉంటుందే తప్ప రాష్ట్రపతి పరిధిలో ఉండదనే విషయమై డిస్కస్ చేశారు. రాష్ట్ర పతికి ఉన్న అసాధారణమైన అధికారాల గురించి చర్చించడం జరిగింది. సంకీర్ణ ప్రభుత్వాల పరిస్థితి ఏమిటి, చిన్న చిన్న ప్రభుత్వాలు రావడం వల్ల ఈ దేశానికి ఎంత అపకారం జరుగుతుందో కూడా అయన చెప్పడం జరిగింది. ఏదైనా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెడితే, దాని వల్ల ప్రభుత్వం పడిపోయిన తరువాత, తిరిగి ఎవర్ని ప్రధానిగా చేయాలన్న ఆలోచన చేసి, కాబోయే ప్రధాని కూడా ఎవరన్న విషయాన్ని కూడా ఈ అవిశ్వాస తీర్మానంలోనే పొందుపరచాలనే సూచనను కూడా వెంకటరామన్ గారు చేయడం జరిగింది. ఈ విధంగా అనేక విప్లవాత్మకమైన భావాలు ఉన్న అనుభవశాలి ఆయన. వారి అనుభవాలను, వారి క్యారెక్టర్‌ని దృష్టిలో పెట్టుకొని, ఈనాటి రాజకీయ నాయకులందరూ వారి వారి క్యారెక్టర్‌ని మలచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో భారతదేశా

నికి వన్నె తెచ్చిన వెంకటరామన్ గారి మృతి పట్ల, మా తెలుగుదేశం పార్టీ తీవ్రమైన బాధని వ్యక్తం చేస్తోంది. శోకార్తులైన వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాం.

శ్రీ జెల్లి విల్సన్ (అసెంబ్లి) : అధ్యక్షా, ఆర్. వెంకటరామన్ గారు, 4-12-1910న తమిళనాడులోని తంజావూరు జిల్లా లోని, రాజమాడాం గ్రామంలో జన్మించారు. 98 సంవత్సరాల పరిపూర్ణమైన జీవితాన్ని గడిపిన వ్యక్తి ఆయన. మద్రాసు నగరంలో ఆయన విద్యాభ్యాసం కొనసాగించి, న్యాయశాస్త్రంలో డిగ్రీ పట్టా పుచ్చుకొన్నారు. హై కోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయవాదిగా పనిచేశారు. ఆయన జీవితమంతా కాంగ్రెస్ పార్టీతోనే మమేకమై ఉన్నది. ఆర్థికమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, హోం శాఖ ఇన్‌ఛార్జీ మంత్రిగా, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడుగా, ఐక్యరాజ్యసమితి సభ్యునిగా, ఆయన మహోన్నతమైన పదవులు చేపట్టడం జరిగింది. ఆయన ఉపరాష్ట్రపతిగా మరియు 1987వ సంవత్సరం నుండి 1992వ సంవత్సరం వరకు, రాష్ట్ర పతిగా పనిచేశారు. స్వర్గీయ రాజీవ్‌గాంధీ గారి హయాంలో ఆయన రాష్ట్ర పతిగా పదవీ బాధ్యతలు స్వీకరించి, ప్రధాన మంత్రులుగా ముగ్గురిచే ప్రమాణ స్వీకారం చేయించిన చరిత్ర ఆయనకు ఉంది. వి.పి. సింగ్, చంద్ర శేఖర్, పి.వి. నర్సింహా రావు గార్ల తో ఆయన పనిచేశారు. అలాగే, వీరి సమయంలోనే సంకీర్ణ రాజకీయాలనేవి ప్రారంభమయ్యాయి. ఆ సమయంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహా, సహకారాలతో ఈ దేశాన్ని ఒక మంచి మార్గంలోకి తీసుకు వెళ్లడానికి ఆయన తోడ్పడుతూ, దేశాన్ని ముందుకు నడిపించడం జరిగింది. శ్రీ వెంకటరామన్ గారి జీవితం మర్యాద, మన్ననలకు, గౌరవ వానికి స్వచ్ఛమైన పనితీరుకి ప్రతీక. ఆయన జాతీయ విలువలు, ప్రజా స్వామ్య విలువలను కాపాడడంలో గొప్ప దేశభక్తి కలవాడు. ఆయన రాష్ట్ర పతిగా ప్రప్రథమంగా చేసిన ప్రసంగాన్ని సుప్రసిద్ధ దేశభక్తుడైన సుబ్రహ్మణ్య భారతిగారి కవితతో ప్రసంగం ప్రారంభించి, ఈ దేశ ప్రజలకు దేశ భక్తిని ప్రభోధించినటువంటి మహనీయుడు ఆయన అని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, వారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడే మొట్టమొదటగా ప్రపంచ బ్యాంకు నుండి ఋణాన్ని తీసుకురావడం జరిగింది. డా. బి.ఆర్. అంబేద్కర్ గార్కి, వీరి హయాంలోనే 'భారతరత్న' ఇవ్వడం జరిగింది. ఇంత స్వచ్ఛమైన జీవితంలో వారికి ఒకే ఒక మచ్చ ఏర్పడింది. అదేమంటే, శ్రీలంకలో స్వర్గీయ రాజీవ్ గాంధీగారిపై హత్యా యత్నం జరిగి, దాని నుండి నుండి తప్పించుకొని ఆయన క్షేమంగా భారతదేశానికి వచ్చినప్పుడు, ఆయన్ని పరామ ర్శించేందుకు ఎయిర్‌పోర్టుకి స్వయంగా రాష్ట్రపతి గారే వెళ్లడం అనేది పలు విమర్శలకు తావిచ్చింది. వారు వ్రాసిన 'ప్రెసిడెన్షియల్ ఇయర్స్' అనే పుస్తకం ద్వారా అనేక సందేహాలకు సమాధానాలు లభించాయి. ఈనాటి యువతరానికి, ప్రజలకు ఈయన జీవితం అదర్శమని తెలియజేస్తున్నాను. వెంకటరామన్ గారి మరణానికి భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ తరఫున నేను నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూ తిని తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) : అధ్యక్షా, మాజీ రాష్ట్రపతి, గౌరవనీయులు శ్రీ ఆర్. వెంకటరా మన్ గారి మృతికి గాను ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ గారి ఉపన్యాసాలకు వీరు ఆకర్షితులై స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ప్రముఖమైన పాత్రను నిర్వహించారు. వీరు కార్మికోద్యమాలు చేశారు. కార్మిక సంఘాలను ఎర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన నాయకుడని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆయన అనేకమైన ఉన్నత పదవులను చేపట్టడం జరిగింది. పార్లమెంట్ సభ్యునిగా, తమిళనాడు కార్మిక మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా పది సంవత్స రాలపాటు, ఆ రాష్ట్రంలో మంత్రిగా పదవులు చేపట్టి 'పారిశ్రామిక పిత' గా గుర్తింపు సంపాదించుకొన్నారు. వారి కాలంలో ఆ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మాట వాస్తవం. ఇందిరాగాంధీ గారి మంత్రి వర్గంలో

ఆర్థిక శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా అనేకమైన ఉన్నత పదవులను చేపట్టడం జరిగింది. వారు ఏ పద విలో ఉన్నా ఆ పదవికి వన్నె తెచ్చారు. నీతి, నిజాయితీ రాజకీయాల్లో పారదర్శకత పాటించడానికి ఆయన నిజా యితీగా పనిచేశారు.

ఉ.10.30

ఆ విధంగా అనేక విషయాలలో ఆయనను మనం ఆదర్శ వంతంగా తీసుకోవలసినటువంటి అవసరం వుంది. వారు రాష్ట్రపతిగా వున్న సమయంలో కొన్ని బిల్లులను వెనుకకు తిప్పిన సంఘటనలు కూడా వున్నాయి. రాష్ట్రపతి అంటే రబ్బరు స్టాంప్ కాదు. తన అధికారాన్ని ఉపయోగించి దేశ క్షేమంకోసం, ప్రజల కోసం ఆలోచించవలసిన అవసరం రాష్ట్రపతికి ఎంతైనా వుందని, ఆ సందర్భం వచ్చినప్పుడు నిర్భయంగా నిస్సంకోచంగా కొన్ని బిల్లులను వెనుకకు పంపిన చరిత్ర కూడా మన వెంకట్రామన్ గారిది. అన్నిటికన్నా ముఖ్యమైంది మన దేశం తీవ్రమైన సంక్షోభ కాలంలో వున్నప్పుడు డా. వెంకట్రామన్ గారు రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో రాజీవ్ గాంధీ గారి హత్య, బోఫోర్సు కుంభకోణం, అనేక రకాలుగా ఇబ్బందులు, స్కామ్‌లు వున్న సందర్భంలో, దేశం సంక్షోభంలో వున్నప్పుడు వారు రాష్ట్రపతిగా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎలా నడపాలి, కీలకమైన సమయంలో ఏ విధమైన నిర్ణయాలు తీసుకోవాలనడంలో కూడా వారు చాలా నిజాయితీగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఒక సందర్భంలో వారు చెప్పినటువంటి విషయం. 'నేను అందరినీ సంతృప్తి పరచకపోవచ్చు, కాని దూషణలు – భూషణలు లేకుండా కొన్ని పద్ధతులు నేను అనుసరించగలిగాను, ఆ సంతృప్తి నాకు వుంది' అని వారు చెప్పడం జరిగింది. ఆ విధంగా వారు ఉన్నత విలువల కోసం, రాజకీయాలలో గౌరవం కోసం నీతిగా– నిజాయతీగా, నిబద్ధతతో పని చేసిన మహా నాయకులు. వారికి నివాళులు అర్పించడం అంటే వారు చూపిన మార్గంలో వారు చెప్పిన మంచి విలువల కోసం మనం పునరంకితం కావలసిన అవసరం వుంది.

వారు రాసిన పుస్తకంలో భిన్నాభిప్రాయాలు వుండవచ్చు. దాని మీద రకరకాల అభిప్రాయాలు వచ్చిన మాట వాస్తవం. వారి అభిప్రాయాలతో ఏకీభవించని అంశాలు కూడా ఆ పుస్తకంలో వున్నాయి. కాని ఏది ఏమైనా వారుచూపించిన మంచి విలువలు, గౌరవాల విషయంలో ఖచ్చితంగా మనం అందరం వారి బాటను అనుసరించవలసిన అవసరం మాత్రం ఎంతైనా వుంది. వారు చూపిన మార్గంలో, గౌరవాలను నిలబెట్టడంలో ఈ తరం వాళ్లం అందరం ఆయనను అనుసరించాలి. వారు 98 సంవత్సరాలు జీవించారు. 98 సంవత్సరాలు జీవనం అంటే నిజంగా చాలా సంవత్సరాలు, అనేక రకాల అనుభవాలను కలిగిన వారు ఆయన. అటువంటి మహానాయకుడు చనిపోవడం వలన దేశానికి, ఇప్పుడున్న రాజకీయ వ్యవస్థకు తీరని నష్టం ఏర్పడింది. మనం వారికి నివాళులు అర్పించడం అంటే, ఈ విధంగా మాట్లాడటం ఒక్కటే కాదు వారు చూపిన విలువలను ముందుకు తీసుకుపోవడమే నిజమైన నివాళి అని నేను భావిస్తున్నాను. ఆ విధమైన పాత్ర మనం నిర్వహించాలని కోరుతూ, వెంకట్రామన్ గారి మృతికి సి.పి.ఐ.ఎమ్. పార్టీ రాష్ట్ర పక్షాన, నా పక్షాన సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. పి.వి. రంగారావు (నామినేటెడ్): అధ్యక్షా, ఆర్. వెంకట్రామన్ గారితో నాకు 1976 నుంచి చాలా సన్నిహితమైన అనుబంధ బాంధవ్యాలున్నాయి. రామస్వామి వెంకట్రామన్ పల్నాటి సిండికేట్‌కు సభ్యులు.

వారు కామరాజు గారి నాయకత్వంలో పని చేశారు. ఇందిరా గాంధీ గారు తమ పేరుతో సొంత పార్టీ పెట్టి అద్భుతమైన విజయాన్ని సాధించి, దుర్గామాతగా పరిగణింపబడ్డారు.

1976–77 లో డి.కె. బారువా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండేవారు. వారు ఒక నినాదాన్ని తయారుచేశారు. అది 'India is Indira, Indira is India' అని. విద్యార్థి దశ నుంచి ఇందిరా గాంధీ గారితో నాకున్న ఆప్యాయతానుబంధాల వల్ల ఆర్. వెంకట్రామన్ గారిని కాంగ్రెసు పార్టీలోకి జాయిన్ చేసుకోవడానికి అవకాశం వుంటుందా అని, ఆ ప్రయత్నం చేయడంలో ఇందిరా గాంధీ గారు అవకాశం యిచ్చారు. అప్పుడు ఆ విషయమై వెంకట్రామన్ గారికి నన్ను వెళ్లి చెప్పవలసిందిగా అడిగారు. ఆ సందర్భంలో ఇందిరా గాంధి గారు చెప్పిన ప్రకారం నేను వెంకట్రామన్ గారి వద్దకు వెళ్లి 'కామరాజ్ నాడార్ గారు యిప్పుడు మీతో లేరు. వారు లేరు కనుక రాష్ట్రంలో మీకు భవిష్యత్తు పెద్దగా వుండక పోవచ్చు, కాబట్టి మీరు మా ఇందిరా గాంధి గారి పార్టీలోకి వస్తే, మీకు మంచి భవిష్యత్తు వుండటానికి అవకాశం వుంటుంది. మీరు దయచేసి కాంగ్రెసు పార్టీలో జాయిన్ కావలసింది' అని చెప్పడం జరిగింది. అప్పుడు వారు 'ఇందిరా గాంధి మెడ్రాసుకు వస్తారా? వారు వస్తే నేను జాయిన్ అవుతాను కాంగ్రెసు పార్టీలో' అన్నారు.

నేనా విషయాన్ని ఇందిరా గాంధీ గారికి చెప్పడం జరిగింది. అప్పుడు నా విజ్ఞప్తి మేరకు శ్రీమతి ఇందిరా గాంధీ గారు స్వయంగా మెడ్రాసు మెరీనా బీచ్‌కు రావడం, దాదాపు 10 – 15 లక్షల మంది ప్రజల ముందు డా. వెంకట్రామన్ గారు కాంగ్రెసు పార్టీలో జాయిన్ కావడం జరిగింది ఆ తర్వాత జరిగిన చరిత్ర మీకు తెలుసు. ఆ సందర్భంలోనే వెంకట్రామన్ గారు ఒక సందేహాన్ని వెలిబుచ్చారు.

అది ''అమాన్యా యత్ర మాన్యంతే,
మాన్యా నాంచ విమాననా
తత్ర త్రీణి వివర్ధంతే దుర్భిక్షం
మరణం భయం''

ఎక్కడ గౌరవించ తగని వారు గౌరవించబడతారో, ఎక్కడ గౌరవించ తగిన వారు అగౌరవించ బడతారో, అవమానించ బడతారో ఆ ప్రాంతంలోకి నన్ను తీసుకు వెళ్ల వద్దు అని దాని అర్థం. వారు చెప్పిన మాటను బట్టి ఆయన తన జీవితాన్నీ చాలా గొప్పగా గడిపారు. ప్లేటో ఊహించిన స్టేట్ ప్రెసిడెంట్ ఎవరైనా వున్నారు అంటే అది డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, డా. రాజేంద్ర ప్రసాద్, డా. ఆర్. వెంకట్రామన్ వంటి గొప్ప వారు మన దేశానికి రాష్ట్రపతులుగా కావడం. ఒక రాష్ట్రపతిగా డా. ఆర్. వెంకట్రామన్ గారు నలుగురు ప్రధానమంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించడం అనేది ఒక అద్భుతమైన విషయంగా నేను భావిస్తాను.

రాజకీయ వినీలాకాశంలో ఒక నైతిక ధృవతార ఎవరైనా వున్నారంటే, అది డా. ఆర్. వెంకట్రామన్ గారు ఒక్కరే. వారు అతి ప్రముఖులలో ప్రముఖులు. మన అదృష్టం ఏమిటంటే, మన రాష్ట్రపతులు గాని, ప్రధాన మంత్రులు గాని దేశ భక్తిలో, దేశ సేవలో గణుతికెక్కిన వారు. వారు చాలా గొప్పగా, ప్రపంచానికే ఆదర్శంగా జీవించడం అన్నది చాలా ప్రశంశనీయమని నేను భావిస్తున్నాను.

ఇందాక మన ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు డా. వెంకట్రామన్ గారి జీవితమే ఒక పాఠ్యం. వచ్చే తరాల వారికి అది ఆదర్శప్రాయం .

''యద్యదాచరతి శ్రేష్ఠః తత్ర దేవేతరో జనాః
స్వయః ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే''

ప్రముఖమైన స్థానాలలో ఏ వ్యక్తులైతే వుంటారో, ఆ వ్యక్తుల ఆచరణ సామాన్య మానవులకు ఒక ఆదర్శప్రాయంగా వుంటుందని దాని అర్థం. డా. వెంకట్రామన్ గారు ఒక వ్యక్తి కాదు. ఒక వ్యవస్థ. ఈ రోజు తమిళ నాడులో పారిశ్రామికీకరణకు ముఖ్యమైన కారణం డా. వెంకట్రామన్ గారే. ఆయన ఆలోచనా ఫలితమే ఈ రోజు మొత్తం భారత దేశంలో తమిళ నాడు రాష్ట్రం పారిశ్రామిక రాష్ట్రంగా అభివృద్ధిని సాధించడం. ఒక్క భారత దేశంలోనే కాదు మొత్తం ప్రపంచంలో కూడా మంచి పేరు ప్రఖ్యాతులను ఆ రాష్ట్రం సాధించింది. డా. వెంకట్రామన్ గారు ఎంత గొప్ప వ్యక్తి అంటే వారు కష్టాలను సుఖాలను సమానంగా ప్రేమించగలిగిన వ్యక్తి. ''అధికారాంతము నందు చూడవలె మా అయ్య సౌభాగ్యములన్'' అని ఆ నాటి ముఖ్యమంత్రి సంజీవయ్య గారు'' చెప్పారు. ఆయన అధికారంలో వున్నప్పుడు ఎంత ఆప్యాయంగా, ఆత్మీయంగా వుండే వారో, అధికారం లేనప్పుడు కూడా అంతే ఆప్యాయంగా, ప్రేమగా, అనురాగంగా,చక్కగా వారు జీవించారు. మనందరికీ వారు ఆదర్శప్రాయం. ఆయన జీవితం పాఠ్యాంశంలో వుంటే బాగుంటుంది. ఇక్కడ మన ముఖ్యమంత్రి గారు వున్నారు కాబట్టి వీలైనంత త్వరగా డా. ఆర్. వెంకట్రామన్ గారి జీవితాన్ని పాఠ్యాంశంగా, పాఠశాల విద్యా ప్రణాళికలో పెడితే బాగుంటుందని సూచిస్తూ, మీకు మరో సారి నా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: Mr. B.Kamalaker Rao.

SRI B. KAMALAKER RAO (Nominated): Dr.R.Venkat Raman was embodiment of discipline, honesty and integrity in public and private life. He held a complete disciplined life and set an example of an Indian way of living. He was a true Indian and an embodiment of Indianness. He preached whatever he practised. He stood by his principles and policies of his party in which he was destined. As an Industries Minister of Madras State it was his concept of establishing Industrial estates. He set an example to other states for having Industrial estates for industrial development. As a Member of the Planning Commission, he was guiding all the States and was telling the Ministers of different States to come forward with plans which are related to their states and relevant to their resources. As a Minister, most of you know, he never budged an inch from his principles. Sir, he led complete life and even though he was wedded to Hindu way of life, he most respectfully honoured every religion in the country and his children who are distinguished in their trades never got into the limelight because they never wanted it. Neither the father, nor the children. He led silent private life. He set an example to others. When he was offered second time President ship, by our late Prime Minister Sri P.V. Narasimha Rao, he honestly refused it and set an example for future Presidents. I convey my deep sympathy to the bereaved family.

ఉ. 10.40

శ్రీ కనుమూరు బాపిరాజు(అసెంబ్లి): అధ్యక్షా, డా. ఆర్. వెంకట రామన్ గారు, ఆ మహానుభావుడు is a complete human in all aspects of life. ఆయన పొలిటీషియన్‌గా ఉన్నా, లాయర్‌గా ఉన్నా, రాష్ట్రపతిగా ఉన్నా, ఏ స్థానంలో ఉన్నా.. he is always a human. ఆ మానవత్వాన్ని గుర్తుంచుకొని జీవించిన

మహానుభావుడు. దైవికంగా అటువంటి మహానుభావుడితో మూడు దశాబ్దాలు పరిచయం ఉన్న వ్యక్తిగా, former Chief Minister, Kumara Swamy Raja, Composite State కి సి.ఎం గా ఉండేవారు. ఆయనకి చాలా అనుచరుడిగా, కుటుంబ సభ్యుడిగా డా. ఆర్. వెంకట రామన్ గారు ఉండేవారు, వారి కుటుంబం తరపున నాకు పరిచయం లభించింది. తరువాత శ్రీ కంచి పరమాచార్య చంద్రశేఖర్ సరస్వతి వారి మఠంలో కూడా ఈయన గౌరవ అధ్యక్షులుగా ఉండేవారు. ప్రతి సంవత్సరం కూడా కంచి పరమాచార్య చంద్రశేఖర్ సరస్వతి గారి యొక్క ప్రతి పుట్టిన రోజు కార్యక్రమానికి కూడా అనేక సంవత్సరాల నుంచి పాల్గొనేటువంటి భాగ్యం మాకు కలిగింది.

ఆయన తమిళనాడులో ఇండస్ట్రీలకు పునాది వేసిన మహానుభావుడు. ఆర్థికంగా తమిళనాడు పుంజుకుందంటే దానికి ప్రధానకారణం ఆయనే. తమిళనాడులో, He was Industries Minister. He is instrumental for industrial development in Tamil Nadu. So, they know him forever. తమిళనాడులోని ఇండస్ట్రీలకు పునాది వేసిన మహానుభావుడు. ఆ రీతిగా కూడా నాకు ఆయన గురించి చాలామంది చెప్పడం జరిగింది. వారు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉండి కూడా మన రాష్ట్రానికి పరిశీలకుడిగా వచ్చేవారు. పరిశీలకుడిగా వచ్చినప్పుడు కూడా ఆయన తీరు, మన దగ్గర ముఖ్యమంత్రిని మార్చేటువంటి సమయంలో కూడా చాలా చాకచక్యంతోటి హైకమాండ్ ఇచ్చిన సూచనలను చాలా జాగ్రత్తగా చెప్పి, సున్నితంగా పూర్తి చేసేటువంటి మహానుభావుడు.

ఇందిరాగాంధీగారు స్వర్గస్తులైనప్పుడు ఆయన ఉపరాష్ట్రపతిగా ఉండేవారు. అది ఆయన జీవితంలో చాలా క్రూషియల్, ఇంపార్టెంట్ పీరియడ్ అని కూడా ఆయన చెప్పడం జరిగింది. ఎందుకంటే, ఇందిరాగాంధీగారు అకస్మాత్తుగా తన ఇంటిలోనే కాల్చబడటం, అదే సమయంలో రాష్ట్రపతిగా ఉన్న శ్రీ జ్ఞానిజైల్ సింగ్ గారు విదేశాలలో ఉండటం, శ్రీ రాజీవ్ గాంధీ గారు కలకత్తాలో ఉండటం, ఆ సమయంలో ఉప రాష్ట్రపతిగా దేశం యొక్క అడ్మినిస్ట్రేషనంతా, ఆయన కంట్రోల్లోకి రావడం జరిగింది. It is the most crucial time of his political career.

ఆరోజు చక్కగా ఆయన disturb కాకుండా, ఒక ప్రధాని on the spot చనిపోయినప్పటికీ, హాస్పటల్‌కి తరలించి మరణించిందనే విషయాన్ని బయటకు చెప్పకుండా, ఇంకా వైద్యం జరుగుతున్నట్లు చెబుతూ, ఆ సీక్రసీని మెయిటింగ్ చేస్తూ, రాష్ట్రపతి వచ్చేంతవరకూ ఈ దేశాన్ని అన్ని రకాలుగా చూసుకుంటూ, ఆయన చేసిన కార్యక్రమాలు, కొద్దిగా విన్నప్పుడు, నాకు ఈ జీవితానికి ఇది సరిపోతుంది అనుకున్నాను.

ఆ మహానుభావుడు ఎంత ట్యాక్ట్‌ఫుల్‌గా disturb కాకుండా అడ్మినిస్ట్రేషన్ క్యాపాసిటీ కూల్‌గా చేసారన్నది, నేను గుర్తుంచుకోవడం నిజంగా నా అదృష్టం. ఆరోజు ఆ మాటలు వినే భాగ్యం నాకు కలిగింది.

నీతి, నిజాయితీ, ప్రేమతత్వం అనేది ఆయనకు సంబంధించిన ఆస్తి. సి.పి.ఐ సోదరులు మాట్లాడుతూ, మచ్చలేని మహానుభావుడికి ఒక చిన్న మచ్చవచ్చిందన్నారు. ఆయన ప్రేమతోటి అన్నారు తప్పా, ఇంకోరకంగా ఎలిగేషన్‌గా కాదు. కాని, దానికి కూడా సమాధానం చెప్పడానికి, ఒక అడుగు ఎందుకు వెనుక్కేస్తున్నానంటే, ఆయనకు మానవత్వం ముందు రాష్ట్రపతి పదవి అడ్డం రాలేదు. మానవత్వం ఉన్న మనిషి కాబట్టి, శ్రీ రాజీవ్ గాంధీ గారి యొక్క, క్రూషియల్ పీరియడ్‌లో భగవంతుడి దయవలన ఆ భయంకరమైన పరిస్థితి నుండి తప్పించాడని, మన ప్రధాన మంత్రిని రక్షించాలనే కృతజ్ఞతతోటి, రాష్ట్రపతి పదవిని ప్రక్కన పెట్టి, మానవత్వంతో

అక్కడికి వెళ్లాడు. దానికి ఒక చిన్న ఉదాహరణ, శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు రాష్ట్రపతిగా ఉన్నప్పుడు, అశోక గార్డెన్‌లో ఆ మహానుభావుడిని చూడడానికి వెళితే, he stood up on his legs. I was a boy of 31 years. నేను వెళ్లి అక్కడ కనబడినప్పుడు, లేచి నిలబడి నన్ను కూర్చోబెట్టారు. అదేంటి సార్, పెద్దాయన నిలబడడం ఏమిటి సార్ అంటే, ఆయనిచ్చిన సమాధానం ఏమిటంటే, మీరు అంత దూరం నుండి వచ్చారు, that is the minimum courtesy one should give అన్నారు. ఒక రాష్ట్రపతి ఒక సామాన్యమైన కుర్రవాడికి లేచినిలబడ్డారంటే, that is the courtesy. అలాగే, ఆ మహానుభావుడు శ్రీ రాజీవ్ గాంధీగారి దగ్గరకు వెళ్లారంటే, అది ఆయనకున్న మానవత్వానికి నిదర్శనం.

మరో విషయం, అప్పట్లో రాష్ట్రపతిగారు హైదరాబాదు వచ్చినప్పుడు, ఆ నాటి ముఖ్యమంత్రి కీ.శ. ఎన్.టి.రామారావుగారు మరియు గవర్నర్ శ్రీమతి కుమిద్ బిన్ జోషి గారు, ఏయిర్‌పోర్ట్‌లో వారిని నాకు పరిచయం చేయబోతున్నారు. అప్పుడు ఆయన అన్నారు, he does not require introduction, he is known by his moustaches అని అన్నారు. అని నవ్వుకుంటూ, మళ్లీ ఏమన్నారంటే, but harmless moustaches అన్నారు. అది harmless moustaches అని పరిచయం చేసారంటే, just think of that person. Moustaches అని అంటూ కూడా, harmless అని వెంటనే శ్రీ ఎన్.టి.రామారావుగారికి చెప్పారు. అప్పుడు అందరూ నవ్వారు. ఆ నవ్వు ఉన్న ఫొటో కూడా అన్ని పేపర్లలో మొదటి పేజీలో వచ్చింది. అంతమందిని, గవర్నర్‌గారు, సి.ఎం. గారు, నాతోసహా అందరూ ఒక్కసారి నవ్వడానికి కారణమయ్యారు. ఆ విషయాన్ని ఎందుకు గుర్తుచేస్తున్నానంటే, ఆయన మానవత్వం ఉన్న మహానుభావుడు. అటువంటి మహానుభావుడి గురించి ఎన్ని చెప్పినా తక్కువే. ఆయన ఆత్మ శాంతించాలని కోరుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, సెలవుతీసుకుంటున్నాను.

ఉ. 10.50

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖమంత్రి):- అధ్యక్షా, గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తున్నాను. అత్యున్నతమైనటువంటి విలువలకు అద్దంలాగా నిలిచినటువంటి మాజీ భారత రాష్ట్రపతి వెంకట్రామన్ గారి మృతి ఈ దేశానికి ప్రత్యేకంగా నేటి యువతకు చాలా లోటుగా కనిపిస్తుంది. పెద్దలందరూ వివిధ కోణాలలో వారి ఔన్నత్యాన్ని, సామర్థ్యాన్ని గురించి చెప్పడానికి ప్రయత్నం చేశారు. ప్రత్యేకంగా బాగా చదువుకుని, చదువు పూర్తి కాగానే మహాత్మాగాంధీ గారి పిలుపు మేరకు రాజకీయాలలోకి అడుగిడి, తొలి ఎన్నికలలో గెలిచినప్పటి నుంచి కూడా శాసనసభ సభ్యుడిగా ఉన్నానా, మంత్రిగా ఉన్నానా, కేంద్ర మంత్రిగా ఉన్నానా అనేవి కాకుండా తాను పుట్టినటువంటి గడ్డ తమిళనాడు అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేసినటువంటి వారుగా వెంకట్రామన్ చరిత్రలో నిలిచిపోయారు.

తమిళనాడు అభివృద్ధి కోసం వెంకట్రామన్ కృషి చేస్తే, 1952 సంవత్సరంలో O.V.Allogation, అనే ఒక Dy.Minister for Railways ఉండేవారు. కేంద్రంలో ఒక డెప్యూటీ మినిస్టర్ ఆయన కృషి కారణంగా తమిళనాడు మొత్తం రైల్వే స్టేషన్స్ కాని, రైల్వేస్ కాని ప్రగతిని సాధించింది అంటే మనుషులు పోయినా కూడా వారు సాధించినటువంటి ప్రగతి, వారి కాలంలో సాగించినటువంటి అభివృద్ధిని తరతరాలుగా గుర్తు పెట్టుకుంటారు. వెంకట్రామన్‌గారు మంచి విలువలు కలిగినటువంటి వారు. అందరిని ఆప్యాయంగా పలకరించేటటువంటి వాడు. ఒక గొప్ప వ్యక్తిని మనం కోల్పోయాం. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: - Dr. Rama Swamy Venkatraman was born on 4th December, 1910, at Rajavanam, Tanjavoor District of Tamilnadu State.

He received his Master Degree in Economics from the Madras University and Law Degree from the Law College, Madras. He enrolled in the High Court of Madras in the year 1935 and in the Supreme Court in the year 1951. He received Doctorate in Law from University of Madras. He was a freedom fighter and actively participated in the Quit India Moment of 1942. During 1947 to 1950, he served as Secretary of the Madras Prudential Bar Federation. Dr.Venkatraman started his political career as member of the Constituent Assembly. He was elected to Prudential Government during 1950-1952 and to the Parliament in the year 1952, from Tanjavoor. He was elected to the Madras State Assembly in the year 1957 and served as Industries Minister in the Cabinet of Sri Kamaraj. He was elected to Lok-Sabha from South Madras Parliamentary Constituency, in the year 1977 and again in the year 1980. He also served as a Member of the Planning Commission in the year 1967 and acted as its Dy.Chairman. He also extended his valuable services as Chairman of Public Accounts Committee of the Parliament during the years 1977-1980.

He was Union Minister for Finance and also for Defence in the Cabinet of Smt.Indira Gandhi during the years 1980-1982. Dr.Venkatraman became Vice-President of India in the year 1982 and later served as President of India from the year 1987 to 1992. Four Prime Ministers served during his term and he maintained cordial relations with all of them. He was an able Administrator, eminent Parliamentarian and a Statesman. He passed away on 27th January, 2009 at the age of 98 years.

With the death of Sri R. Venkatraman the country lost a devoted patriot and a distinguished Statesman. The void caused by his death is difficult to fill in.

Now, the House will observe a two minutes silence as a mark of respect to the departed soul.

(The entire House then stood up and observed silence nem com for two minutes as a mark of respect to the departed soul)

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10-00 AM tomorrow, i.e., Wednesday, the 04th of February, 2009.

(The House then adjourned at 10-56 AM to meet again at 10-00 AM on Wednesday, the 04th of February, 2009)

* * *